సాక్షి
మెదక్
శుక్రవారం । 24 । జనవరి । 2025



కోట్లకు చేరిన ఉచిత ప్రయాణం

'మహాలక్ష్మి' కింద మహిళలు రూ.4,500 కోట్ల ఉచిత ప్రయాణం చేశారని మంత్రి పొన్నం తెలిపారు. వివరాలు IIలో ▸



జామ తోట లాభాల బాట

గిరిజన రైతు శంకర్‌నాయక్ జామతోట సాగు చేస్తూ లాభాలు అర్జిస్తున్నాడు.

వివరాలు IIలో ▸



వేతనాలు అందేనా?

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అర్చకులకు నెలల తరబడి వేతనాలు విడుదల కావడం లేదు.

వివరాలు IIIలో ▸

న్యూస్‌రీల్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: ఎస్టీయూ

మెదక్ కలెక్టరేట్: విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం అన్నారు. గురువారం డీఈఓ రాధాకిషన్ చేతుల మీదుగా యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. కొత్త మండలాలల్లో సామగ్రి, ఎంఈఓ కార్యాలయం సిబ్బందిని పూర్తిగా నియమించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డీఈఓ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు జంక అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిమల్లె జగన్, ఇతర సభ్యులు పరశురాం, దివ్య, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి



డీఆర్‌డీఓకు ఫిర్యాదు చేస్తున్న వెల్మకన్న గ్రామస్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను విధుల నుంచి తొలగించాలని డీఆర్‌డీఓ శ్రీనివాసరావుకు గురువారం వెల్మకన్న గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ ముత్యాలు అవకతవకలకు పాల్పడుతున్నాడని తెలిపారు. గతంలో ఓసారి సస్పెండ్ అయిన తిరిగి విధుల్లో చేరాడన్నారు. ఇటీవల జరిగిన సామాజిక తనిఖీలో సైతం తిరిగి అధికారులు సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. మరోసారి అతడిని విధుల్లోకి తీసుకోకుండా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాజేందర్, ప్రకాష్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్త, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. దీంతో పాటు గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ఏకపక్షంగా ఏర్పాటు చేశారని ఫిర్యాదు చేశారు.

అన్ని అంశాలపై అవగాహన అవసరం: డీఈఓ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో అధికారులు

మెదక్ కలెక్టరేట్: విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలని డీఈఓ రాధాకిషన్ సూచించారు. ఈనెల 25న జిల్లా కేంద్రంలో నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం మెదక్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. పోటీల్లో జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థుల వివరాలను జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి వివరించారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, హెచ్‌ఎం రేఖ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జ్యోతి యాత్ర'ను విజయవంతం చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశం

చేగుంట(తూప్రాన్): అమరవీరుల జ్యోతి యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం పిలుపునిచ్చారు. చేగుంటలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈనెల 25వ తేదీ నుంచి 28 వరకు సీపీఎం రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 25న చేగుంట మండలం పొలంపల్లి శివారులో కేవల్‌కిషన్ సమాధి నుంచి అమరవీరుల జ్యోతి యాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా నాయకురాలు బాలమణి, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల వేళ.. పరేషాన్ వద్దు

ఫోన్ చేయండి.. ఒత్తిడిని తగ్గించుకోండి

- ఇంటర్ విద్యార్థులకు టెలీమానస్ సేవలు
- 24 గంటలు అందుబాటులో టోల్ ఫ్రీ



మెదక్ కలెక్టరేట్: ఇంటర్ వార్షిక పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతుంటారు. సరిగా రాయలేక పోతామనే భావన వారిని మరింతగా భయపెడుతుంది. అయితే ఇది విద్యార్థి స్వయంగా సృష్టించుకునే ఒత్తిడి. ఇలాంటి వారికి అండగా నిలవాలని ఇంటర్ బోర్డు టెలీమానస్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. పరీక్షల వేళ విద్యార్థుల ఒత్తిడిని తగ్గించి వారిలో మనోధైర్యం నింపేలా నిపుణులు సూచనలు అందిస్తున్నారు.

మార్చి 5వ తేదీ నుంచి పరీక్షలు

మార్చి 5వ తేదీ నుంచి 25 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. అలాగే ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఇంటర్ బోర్డు ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఇప్పటికే 90 రోజుల ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. ప్రతివారం పరీక్షలు నిర్వహించడంతో పాటు చదువులో వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విద్యార్థుల అభ్యసన పెంపుపై చర్యలు తీసుకుంటుంది.

జిల్లాలో 59 కళాశాలలు

జిల్లాలో మొత్తం 59 జూనియర్ కళాశాలలు ఉండగా, 16 ప్రభుత్వ కళాశాలు, 10 ప్రైవేట్ కళాశాలలు, 33 సెక్టోరియల్ కళాశాలలు ఉన్నాయి. మొదటి సంవత్సరంలో 6,066, ద్వితీయ సంవత్సరంలో 6,418 కలిపి మొత్తం 12,484 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా అన్ని కళాశాలల్లో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు మెడిటేషన్ క్లాస్‌లు నిర్వహిస్తున్నారు.

14416 టోల్‌ఫ్రీ నంబర్

టెలీమానస్ 14416 టోల్‌ఫ్రీ నంబర్ గురించి చాలా మందికి అవగాహన లేక సేవలకు దూరంగా ఉంటున్నారు. ఒత్తిడి, క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. విద్యార్థుల కోసం ఈ సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి. సిబ్బంది ఓపికగా సమస్యలను వింటూ సమాధానాలు ఇస్తారు. ఇంటర్‌తో పాటు భవిష్యత్ లక్ష్య సాధనకు అవలంబించాల్సిన పద్ధతులను వివరిస్తారు. సోషల్ మీడియాకు దూరంగా ఉంటే కలిగే ప్రయోజనాలు, ఆరోగ్యం, జాగ్రత్తలు, చదువు ప్రణాళిక, ఒత్తిడికి గురికాకుండా మార్కుల సాధనకు సలహాలు, సూచనలు ఇస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి



పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికావొద్దు. పరీక్ష తప్పుతామని ఆందోళన చెందొద్దు. విద్యాపరంగా ఏమైనా సమస్యలుంటే అధ్యాపకుల ద్వారా పరిష్కరించుకోవాలి. అలాగే టెలీమానస్ సేవల కోసం 14416 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలి. అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి భయం పోగొడుతారు.

– మాధవి, డీఐఈఓ

పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యం

- డీజీపీ డాక్టర్ జితేందర్
- జిల్లాలో కొత్త పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు



సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న డీజీపీ జితేందర్, ఎంపీ రఘునందన్‌రావు తదితరులు

మెదక్ మున్సిపాలిటీ: తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోలీస్‌శాఖ పనిచేస్తుందని రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్‌ను ప్రారంభించి మాట్లాడారు. జిల్లాకు మంచి పరేడ్‌గ్రౌండ్ రావడం శుభసూచికం అన్నారు. క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వం అలవాటు పడుతుందన్నారు. పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పోలీసులకు సంబంధించిన ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. సరెండర్ లీవ్‌ల బిల్లుల కోసం రూ. 200 కోట్లు, ఆరోగ్య భద్రత కోసం రూ. 75 కోట్లు విడుదలైనట్లు వివరించారు. అమీన్‌పూర్, రాయపోల్, చేగుంట, నార్సింగి, మండల కేంద్రాల్లో కొత్త భవనాల నిర్మాణంతో పాటు నూతన మండల కేంద్రాల్లో పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి నిబద్ధత, క్రమశిక్షణ గల అధికారి అని కొనియాడారు. తాను నిర్మల్ ఏసీపీగా ఉన్నప్పుడు ఆయన కడెం ఎస్సైగా పనిచేశారని గుర్తుచేశారు. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ.. పోలీసుల మెడికల్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. టీఏ, డీఎల్ కూడా రావడం లేదని.. దీనిని మొదటి ప్రాధాన్యతగా చూడాలని కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి కొన్ని పోలీస్‌స్టేషన్ భవనాల నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయని, కొత్త పోలీస్‌స్టేషన్లు సైతం కావాల్సి ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో సీసీటీవీలు పనిచేయడం లేదని డీజీపీ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు, జిల్లాలోని అన్ని మండలాల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నక్సల్స్, నార్కోటిక్ డ్రగ్స్‌పై ఉక్కుపాదం

నక్సల్స్, నార్కోటిక్ డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని డీజీపీ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసులను త్వరితగతిన ఛేదించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో డయల్ 100 సేవలందించేందుకు 2,000 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సైబర్ క్రైమ్‌తో రూ. 180 కోట్లు రికవరీ చేశామన్నారు. రూ. 300 కోట్లను వేరే అకౌంట్‌లోకి వెళ్లకుండా అడ్డుకున్నట్లు వివరించారు. ప్రపంచస్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ 24గంటలు సేవలందిస్తుందని చెప్పారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కలెక్టర్ రాహుల్‌రాజ్



గ్రామ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

రేగోడ్(మెదక్)/అల్లాదుర్గం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మండలంలోని సిందోల్‌లో గురువారం జరిగిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయాలకతీతంగా అర్హులను పథకాలకు ఎంపిక చేయాలని సూచించారని చెప్పారు. ఏదైనా కారణంతో అర్హత ఉండి జాబితాలో పేర్లు రాకపోతే గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా పథకంలో సాగుకు యోగ్యం కానీ భూములను తొలగించామని, సాగు భూములకే రైతు భరోసా వర్తింపచేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు మూడు దఫాలుగా జాబితాలు తయారు చేశామన్నారు. మొదటి విడతలో ఇళ్ల స్థలాలు ఉండి అర్హత ఉన్న వారికి, రెండో జాబితాలో ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, రుణమాఫీ చేసిందన్నారు. రూ. రెండు లక్షల పైన ఉన్న రుణాలు దశలవారీగా మాఫీ అవుతాయని వివరించారు. అనంతరం మర్పల్లి ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి నూతన భవనంలోకి మార్చాలంటూ అధికారులను ఆదేశించారు. అనంతరం అల్లాదుర్గంకు మంజూరైన మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల, ఐటీఐ, ఫైర్‌స్టేషన్, ఐసీడీఎస్ ప్రాజెక్టు భవన నిర్మాణాల కోసం రెవెన్యూ అధికారులు ప్రతిపాదించిన స్థలాలన్ని కలెక్టర్ పరిశీలించారు. నీటి సౌకర్యం, రవాణాపై తహసీల్దార్ మల్లయ్యను అడిగి తెలుసున్నారు. గ్రామానికి దగ్గరలో ప్రభుత్వం స్థలం ఉందా అని ఆరా తీశారు. కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు.

తెరపైకి 'పేట' ఆర్టీసీ డిపో!

- 20 ఏళ్ల క్రితమే ఐదెకరాల అందజేత
- ఇప్పటికీ మంజూరు కాని ఆర్టీసీ డిపో
- మంత్రి ప్రకటనతో మళ్లీ ఆశలు



డిపో ఏర్పాటు కోసం కేటాయించిన స్థలం ఇదే

రామాయంపేట(మెదక్): రాష్ట్రంలో కొత్తగా బస్ డిపోలను ఏర్పాటు చేస్తున్నట్లు ఇటీవల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడంతో రామాయంపేట డిపో వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. బస్‌డిపో ఏర్పాటు కోసం సుమారు 20 ఏళ్ల క్రితం స్థానికులు తారురోడ్డును ఆనుకుని ఉన్న విలువైన ఐదెకరాల స్థలాన్ని చదును చేసి ఇచ్చారు. అప్పుడు సీఎం హోదాలో చంద్రబాబునాయుడు, అప్పటి రవాణాశాఖ మంత్రి కేసీఆర్ సదరు స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో డిపో మంజూరు చేస్తామని ప్రకటించారు. ఆమేరకు ఆర్టీసీ వారు సదరు స్థలాన్ని సంస్థ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుని చుట్టూ హద్దులు ఏర్పాటుచేశారు. తరువాత ఈ విషయమై ఎవరూ పట్టించుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. దీంతో విలువైన ఈ స్థలం అన్యాక్రాంతమవుతుంది. ఆర్టీసీ అధికారులు ఏర్పాటుచేసిన హద్దులను సైతం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. డిపో మంజూరు కోసం స్థానికులు పలుమార్లు అప్పటి ఆర్టీసీ చైర్మన్ సత్యనారాయణరావుకు వినతిపత్రాలు అందజేశారు. రామాయంపేట పరిసరాల్లో నిజాంపేట, నార్సింగి, చేగుంట, చిన్నశంకరంపేట, మాసాయిపేట, కామారెడ్డి జిల్లా బిక్కనూర్, దోమకొండ, బీబీపేట, సిద్దిపేట జిల్లా పరిధిలోని భూంపల్లి తదితర మండలాలు ఉన్నాయి. రామాయంపేటలో డిపో ఏర్పాటైతే చుట్టుపక్కల ఉన్న సుమారు 100 గ్రామాలకు రవాణా సదుపాయం ఏర్పడుతుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అర్హులనైనా ఎంపిక చేయరా?

- జాబితాలో పేర్లు లేకపోవడంపై ఆగ్రహం
- పంచాయతీ కార్యదర్శిని చుట్టుముట్టిన గ్రామస్తులు



ప్రజలకు నచ్చచెబుతున్న అదనపు కలెక్టర్ నగేష్

కొల్చారం(నర్సాపూర్): ఇల్లు ఉన్న వారికే కొత్తగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంపై మండలంలోని కిష్టాపూర్ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామంలో గురువారం ప్రజాపాలనలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ నగేష్ హాజరయ్యారు. గ్రామసభ ప్రారంభం కాగానే తహసీల్దార్ గఫార్‌మియా గ్రామంలో ఇళ్ల మంజూరుకు సంబంధించిన పేర్లను చదువుతున్న క్రమంలో ఇప్పటికే ఇళ్లు ఉన్న వారి పేర్లే జాబితాలో ఉండడం, గుడిసెల్లో ఉంటున్న తమ పేర్లు ఎందుకు లేవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి మమత అవినీతికి పాల్పడిందని, ఆమెను వెంటనే గ్రామం నుంచి పంపి వేయాలంటూ అదనపు కలెక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. దీంతో గందరగోళ వాతావరణం నెలకొంది. దీంతో అదనపు కలెక్టర్ నగేష్ జోక్యం చేసుకొని జాబితాలో పేర్లు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని, తిరిగి సర్వే జరిపి అర్హులకే పథకాలు వర్తింపజేస్తామని ప్రజలకు నచ్చజెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయినప్పటికీ అక్కడి ప్రజలు శాంతించలేదు. పంచాయతీ కార్యదర్శిని చుట్టుముట్టి ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోదావరి, పీఏసీఎస్ చైర్మన్ మల్లేశంగౌడ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని డీడబ్ల్యూఓ హైమావతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాకు రూ. 50 వేల విలువైన 25 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. గతంలో లబ్ధిపొందిన వారికి అవకాశం లేదన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి 2వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం సంబంధిత వెబ్‌సైట్‌లో సంప్రదించాలని చెప్పారు.

ఆ దరఖాస్తులు ఎటుపోయాయి?

నాగ్సాన్‌పల్లి గ్రామసభలో ఎమ్మెల్యే సునీతారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్/కౌడిపల్లి: ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని ఎంపిక చేయకుండా కులగణన సర్వే ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం ఏమిటని, ప్రజాపాలన దరఖాస్తులు ఎటుపోయాయని ఎమ్మెల్యే సునీతారెడ్డి అధికారులను ప్రశ్నించారు. గురువారం మండలంలోని నాగ్సాన్‌పల్లి గ్రామసభకు ఎమ్మెల్యే హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు జాబితా చదవడంతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న తమకు రేషన్‌కార్డులు మంజూరు కాలేదని గ్రామస్తులు చెప్పారు. గ్రామసభకు ప్రత్యేక అధికారి, ఐబీ ఏఈ రవిమోహన్ గంట ఆలస్యంగా రావడంతో చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఎమ్మెల్యే ఆదేశించారు. చెరువు కట్టు కాలువకు సంబంధించిన పూర్తి నివేదిక ఇవ్వాలని ఏఈని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం నర్సాపూర్‌లో ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్రామ, వార్డు సభలలో ప్రజలు అధికారులను తిడుతున్నారని, పథకాలు తమకెందుకు మంజూరు చేయలేదని నిలదీస్తున్నారని తెలిపారు. జాబితాలో పేర్లు లేని వ్యక్తులు మళ్లీ దరఖాస్తు చేయాలనడం విచారకరమని అన్నారు. రైతు భరోసా ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని మాట మార్చారన్నారు. ఆత్మీయ భరోసా పథకంలో అనర్హుల పేర్లు ఉన్నాయని, వాటిని సరి చేసి అర్హులకు అందజేయాలని డిమాండు చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలు సరిగా లేవన్నారు. సమావేశంలో ఆయా మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సత్యంగౌడ్, యాదాగౌడ్, సూరారం నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

భగ్గుమన్న విభేదాలు

పటాన్‌చెరు కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే గూడెం వర్సెస్ కాటా



రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ కార్యకర్తలు

పటాన్ చెరు: కాంగ్రెస్‌లో విభేదాలు భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి కాంగ్రెస్ అసమ్మతి సెగ తగిలింది. గూడెం కాంగ్రెస్‌లో చేరినప్పట్నుంచీ ఆ పార్టీ కార్యకర్తలు ఆయనపై లోలోపల రగిలిపోతూనే ఉన్నారు. గురువారం పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనానికి పార్టీ శ్రేణులు ప్రయత్నించడంతో పాటు క్యాంపు కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ప్రశాంత రాజకీయాలకు పెట్టింది పేరైన పటాన్‌చెరు నియోజకవర్గంలో తొలిసారి రాజకీయం రచ్చకెక్కింది. కాంగ్రెస్‌లో చేరినప్పటికీ గూడెం బీఆర్‌ఎస్‌కే అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలతో ఇటీవల బొల్లారంలో ఎమ్మెల్యే పర్యటనను కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే గూడెంపై కాంగ్రెస్ పార్టీకే చెందిన కాటా శ్రీనివాస్‌గౌడ్ తన వర్గీయులను రెచ్చగొడుతున్నారని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

ఇప్పటికీ గులాబీ రంగు కుర్చీలే...

ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో కనీసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో కూడా పెట్టలేదని ఆ కార్యాలయంలో కుర్చీలు ఇంకా గులాబీ రంగులోనే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. గ్రామాల్లో పట్టణాల్లో కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్యే సరైన గుర్తింపునివ్వడం లేదని బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికే ప్రాధాన్యతనిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే వాస్తవానికి పటాన్‌చెరులో బీఆర్‌ఎస్ కాంగ్రెస్‌లో అధికార ప్రతిపక్షంగా కొనసాగుతోందనేది బహిరంగ రహస్యం.

గూడెం జంప్‌తో ఆశలపై నీళ్లు

గత 15 ఏళ్లుగా కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష నాయకులుగానే పోరాటం చేస్తూ ఉండిపోయారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రాగానే నామినేటెడ్ పదవులు, ఇతర పదవులపై ఆశలుపెట్టుకున్న కాటా శ్రీనివాస్ వర్గీయులు గూడెం పార్టీలోకి రావడంతో నీరుగారిపోయారు. అయితే అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే కాటా శ్రీనివాస్‌గౌడ్ అధికారుల బదిలీల విషయంలో చక్రం తిప్పారు. దీంతో ఎమ్మెల్యేగా తాను పట్టుకోల్పోతున్నానని గ్రహించిన గూడెం మహిపాల్‌రెడ్డి నేరుగా సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి తన అనుచరగణం సూచించినట్లుగా అధికారులను బదిలీలను చేయించుకున్నారు. దీంతో అధికారంలోకి వచ్చినప్పటికీ తాము ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నేతలుగా మిగిలిపోవాల్సి వస్తోందని కాటా వర్గం అసంతృప్తితో రగిలిపోతోంది. ఎలాగైనా రాష్ట్ర కాంగ్రెస్ దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతోనే తాజాగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు.

చిల్లర రాజకీయాలు తగవు

కాటా వర్గంపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చిల్లర రాజకీయాలు–చిల్లరగాళ్లు అంటూ కాటానుద్దేశించి విమర్శలు చేశారు. తన క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించారు. ప్రజలతో రెండుసార్లు ఛీ కొట్టించుకున్నా కాటాకు ఇంకా సిగ్గులేదు, రాదు అని మండిపడ్డారు. కార్యాలయంపై దాడి విషయాన్ని అధిష్టానం పెద్దలకు తీసుకెళ్తానని చెప్పారు.



ఒక నియోజకవర్గం.. మూడు గ్రూపులు

ఒకవైపు ఎంపీగా పోటీ చేసిన నీలం మధు ముదిరాజ్ మరోవైపు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కాటా శ్రీనివాస్‌గౌడ్ వర్గీయులతో పటాన్‌చెరు కాంగ్రెస్ మూడు గ్రూపులుగా విడిపోయింది. గురువారం కొల్లూరులో మాజీ సర్పంచ్ రాజీవ్ నేతృత్వంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యేపై నిరసన వ్యక్తం చేశారు. ఇకనుంచి ప్రతీ చోట ఎమ్మెల్యే గూడెంను అడ్డుకోవాలని కాటా వర్గం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీని కాపాడుకునేందుకే ఈ చర్యలు తీసుకోవాల్సి వస్తోందని కాటా వర్గీయులు బహిరంగంగా చెబుతున్నారు.

బాలికల గురుకుల పాఠశాల తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న కమిషనర్ బాల మాయాదేవి

తూప్రాన్: పట్టణంలోని పోతరాజుపల్లి వద్ద కొనసాగుతున్న వెల్దుర్తి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కమిషనర్ బాల మాయాదేవి గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాబోధన, భోజన వసతులు, వైద్యపరీక్షలు తదితర సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి రాత్రి నిద్రించారు.

క్లుప్తంగా

కబడ్డీ పోటీలకు ఎంపికలు


కబడ్డీ ఆడుతున్న ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో బాలబాలికల బ్లాక్ లెవల్ కబడ్డీ పోటీలు, రాష్ట్ర స్థాయి కబడ్డీ ఎంపికలు నిర్వహించారు. పోటీలను ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా 16 మంది యువజన విభాగంలో, మరో 18 మంది బాలికలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కబడ్డీ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షుడు ఎన్‌సీ సంతోష్, ప్రధాన కార్యదర్శి శివకుమార్ తెలిపారు.

రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలి


కార్మికులకు మద్దతు తెలుపుతున్న నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, టీజీయూఈఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి, టీజీయూఈఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటం మధు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాల్గో రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యుత్ రంగంలో కీలకంగా పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. ఒకే సంస్థలో ఒకే నిబంధన ఉండాలన్నారు. విద్యుత్ రంగంలో మాత్రం రెండు రూల్స్ అండ్ రెగ్యులేషన్ ఉండడం దారుణమన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పూర్తి మద్దతు తెలుపుతామన్నారు.

మహిళ అదృశ్యం


రామన్నగారి లక్ష్మి

కల్హేర్(నారాయణఖేడ్): మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు కల్హేర్ ఎస్ఐ వెంకటేశం గురువారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం నాగధర్ గ్రామానికి చెందిన రామన్నగారి లక్ష్మికి మతి స్థిమితం బాగాలేకపోవడంతో కుటుంబీకులు ఎర్రగడ్డ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అప్పటి నుంచి ఇంటి వద్దే ఉంటుంది. 20న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఎక్కడ ఆచూకీ లభించలేదు. లక్ష్మి కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశం తెలిపారు.

మత్తు పదార్థాలపై పోలీసుల తనిఖీలు


తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

సిద్దిపేటకమాన్: గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిద్దిపేట వన్ టౌన్ సీఐ వాసుదేవరావు తెలిపారు. పట్టణంలోని పాన్‌షాపులు, కిరాణ దుకాణాలు, అనుమానిత ప్రాంతాల్లో నార్కోటిక్ స్పెషల్ డాగ్స్ ద్వారా పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వాసుదేవరావు మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై నార్కోటిక్ డాగ్స్ ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గంజాయిని విక్రయించినా, నిల్వ ఉంచినా, డ్రగ్స్ తీసుకున్నా వారిపై కేసులు నమోదు చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కోట్లకు చేరిన ఉచిత ప్రయాణం

- పెరిగిన మహిళల సంఖ్య
- డ్రైవర్ల శ్రమ ద్వారానే ఆర్టీసీ ముందుకు
- 3,038 డ్రైవర్లు, కండక్టర్లు నియామకం
- ప్రతీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్
- హుస్నాబాద్‌లో ఆధునీకరణ బస్‌స్టేషన్, కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: ఏడాది కాలంలో ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం కింద మహిళల ప్రయాణం కోట్లకు చేరిందని, అలాగే రూ.4,500 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో రూ.2 కోట్ల వ్యయంతో ఆధునీకరణ బస్ స్టేషన్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బస్సులను సక్రమంగా నడుపుతూ యాక్సిడెంట్లు తగ్గిస్తూ డ్రైవర్ల శ్రమ ద్వారా ఆర్టీసీ ముందుకు పోతుందన్నారు. హుస్నాబాద్ డిపో నష్టాల నుంచి లాభాల బాట పట్టి రూ.4 2 లక్షల ఆదాయం రావడం సంతోషకమన్నారు. నియోకవర్గంలోని 129 గ్రామాలకు ఆర్టీస్ బస్సులను నడిపిస్తున్నామని తెలిపారు. బస్సుల్లో వంద మందిలో 69 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేస్తుంటే 31 మంది మాత్రమే మగవారు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు.

హుస్నాబాద్ నుంచి ఏసీ బస్సుల్లో..

కాంగ్రెస్ ప్రభుత్వంలో 2,000 కొత్త బస్సులు కొనుగోలు చేసి, మరో 600 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గతంలో 3,500 మంది ఆర్టీసీ ఉద్యోగులు రిటైర్‌మెంట్ అయితే కొత్తగా ఒక్క నియామకం జరగలేదన్నారు. ప్రస్తుతం 3,038 మంది డ్రైవర్లు, కండక్టర్ల నియామక ప్రక్రియ ప్రారంభమైందన్నారు. కాలుష్యాన్ని నివారించేందుకు హైదరాబాద్‌లో ఎలక్ట్రికల్ బస్సులను తీసుకురాబోతున్నామని తెలిపారు. ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. హుస్నాబాద్ నుంచి ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌కు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. అంతకు ముందు బస్టాండ్ ఆవరణలో సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించారు. సాయంత్రం హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయం మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం, అలాగే మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ముస్లిం విద్యార్థినీలకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరి, ఆర్టీసీ ఈడీ ఖాన్, ఆర్టీసీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ రామ్మూర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అనిత, డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల భవనాలకు రూ.82 లక్షలు మంజూరు


పోతారం(ఎస్)లో కలెక్టర్ మనుచౌదరిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్ మను చౌదరితో కలిసి గురువారం సందర్శించారు. విద్యార్థులు చదువుకోవడానికి తరగతి గదులు, మూత్రశాలలు లేవని చెప్పడంతో రెండు తరగతి గదులు, మూత్రశాలు, ప్రహరీ నిర్మాణానికి రూ.52 లక్షల నిధులు మంజూరు చేశారు. తోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేసినట్లు ఎంఈఓ బండారి మనీల తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. వీరి వెంట సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు తదితరులు ఉన్నారు.

క్రీడల్లో రాణించి ప్రతిభను చాటాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి
- అట్టహాసంగా ప్రారంభమైన పాలిటెక్నిక్ క్రీడా పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

గజ్వేల్‌రూరల్: క్రీడాకారులు తమలోని ప్రతిభను చాటి క్రీడా పోటీల్లో రాణించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సూచించారు. పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్ ఆవరణలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఉమ్మడి జిల్లా పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా పోటీలు అట్టహాసంగా మొదలయ్యాయి. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి పాల్గొని క్రీడాపోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు ఓటమితో నిరాశ చెందకుండా విజయం వైపు అడుగులు వేయాలని, ఇలాంటి పోటీల ద్వారా తమలోని ప్రతిభను చాటుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. బాలుర, బాలికల విభాగంలో రెండ్రోజుల పాటు క్రీడా పోటీలు జరుగనుండగా ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నట్లు గజ్వేల్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కృష్ణారావు తెలిపారు. కార్యక్రమంలో పీడీ రవీంద్రతోపాటు ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, టెన్నీస్ వాలీబాల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎస్‌కే హైదర్ పటేల్‌తో పాటు నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ టోర్నీలో సత్తాచాటిన బాలికలు

పూలే బాలికల గురుకులంలో ముగిసిన పోటీలు


విజేత జట్టుతో ఏసీపీ పురుషోత్తంరెడ్డి తదితరులు

వర్గల్(గజ్వేల్): వర్గల్ పూలే బాలికల గురుకులంలో ఐదురోజుల పాటు కొనసాగిన అస్మిత ఖేలో ఇండియా అండర్–17 బాలికల ఫుట్‌బాల్ పోటీలు గురువారం ముగిశాయి. తెలంగాణ ఫుట్‌బాల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ బాలికలు ప్రథమ స్థానం, హైదరాబాద్ మహిళా విభాగం క్లబ్ బాలికలు ద్వితీయ స్థానంలో నిలిచారు. ముగింపు కార్యక్రమానికి గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, తెలంగాణ ఫుట్‌బాల్ ఫెడరేషన్ సెక్రెటరీ జీపీ ఫల్గుణ ముఖ్యఅతిథులుగా హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటల పోటీల్లో గెలుపోటములు సహజమని, క్రీడల్లో రాణించిన వారికి ఉన్నత చదువులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. క్రీడారంగంలో బాలికలు రాణించేలా ప్రోత్సహిస్తున్న ప్రతీ ఒక్కరికి సిద్దిపేట అసోసియేషన్ ప్రతినిధి గణేశ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూలే గురుకుల ప్రిన్సిపాల్స్ భాస్కర్ రావు, లక్ష్మీదేవి, రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ మురళీ, ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు సుగుణాకర్ రెడ్డి, నర్సింలు, చక్రపాణి గౌడ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

కొమురవెల్లి దైవ దర్శనానికి వస్తూ..

- డీసీఎంను ఢీకొట్టిన బైక్
- ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

కొమురవెల్లి(సిద్దిపేట): రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని అయినాపూర్ శివారులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. హైదరాబాద్‌లోని మల్కాజిగిరి కిచెందిన సతీష్ (36) స్విగ్గీ ఫుడ్ డెలివరీ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్ పని చేస్తున్నాడు. గురువారం ఏడుగురు స్నేహితులతో కలసి నాలుగు బైక్‌లపై కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి బయలు దేరారు. మార్గమధ్యలో అయినాపూర్ గ్రామ సమీపంలోని ఓ మలుపు వద్ద డీసీఎం వాహనంను కొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వంశీకి తీవ్ర గాయాలు కాగా, వెనుక కూర్చున్న సతీశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


రాజు (ఫైల్)

చేగుంట(తూప్రాన్): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఉట్ల రాజుకు మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన హేమలతతో 16 ఏళ్ల కిందట వివాహమైంది. 10 ఏళ్లుగా రాజు చెట్లతిమ్మాయిపల్లిలో ఉంటున్నాడు. భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండగా బుధవారం రాత్రి రాజు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజును అత్తగారి కుటుంబీకులే ఉరివేసి రాజును చంపి ఉంటారని మృతుడి సోదరుడు సంజీవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన ఆటో

ఇద్దరికీ తీవ్ర గాయాలు

శివ్వంపేట(నర్సాపూర్): ఆటో డ్రైవర్ బైక్‌తో పాటు నడుచుకుంటూ వెళ్తున్న మహిళను ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామ శివారు తూప్రాన్– నర్సాపూర్ హైవే పై గురువారం సాయత్రం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మగ్దూంపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ అఖీర్ మద్యం మత్తులో ట్రాలీ ఆటో నడుపుతూ అతివేగంగా చిన్న గొట్టిముక్ల గ్రామానికి చెందిన కర్రె రాజు స్కూటీపై తూప్రాన్ వైపునకు వెళ్తుండగా ఢీకొట్టాడు. అనంతరం శివ్వంపేటకు చెందిన పెద్దకొళ్ల లక్ష్మీ వంట కోసం కట్టెలు సేకరించి రోడ్డు పక్కనుంచి నడుచుకుంటూ వస్తుండగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా పోలీసులు 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మద్యం మత్తులో ప్రమాదాలకు కారణమైన ఆటో డ్రైవర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

చికిత్స పొందుతూ బాలుడు..

నర్సాపూర్ రూరల్: చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందిన ఘటన నర్సాపూర్ మండలం రాంజ్య తండా పంచాయతీ పరిధిలోని భీమ్లా తండాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. భీమ్లా తండాకు చెందిన గూగులోత్ నందు కుమారుడు గూగులోత్ కార్తీక్ (12) భీమ్లా తండా సమీపంలోని ఓ ప్రవేట్ వెంచర్‌లో 20న అనుమానాస్పద స్థితిలో మంటలు అంటుకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. అదే రోజు కార్తీక్‌ను హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా గురువారం మృతి చెందాడు. కార్తీక్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు నర్సాపూర్ ఎస్సై లింగం తెలిపారు.

చోరీకి యత్నించిన దొంగలు అరెస్ట్


దొంగలను చూపుతున్న పోలీసులు

దుబ్బాకరూరల్: వృద్ధురాలు మెడలోంచి పుస్తెల తాడు ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించిన దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ గంగరాజ్ కథనం మేరకు.. మండలంలోని హబ్షిపూర్ గ్రామానికి చెందిన బట్టు లక్ష్మి అనే వృద్ధురాలు 20న ఉదయం ఇంటి ఎదుట శుభ్రం చేస్తుంది. దొంగలు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలో నుంచి పుస్తెల తాడును ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించారు. ఆమె అరుపులు విని చుట్టుపక్కల వారు రావడంతో దొంగలు పరారయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అదే ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. అదే గ్రామానికి చెందిన జోగు ప్రవీణ్, జోగు భాను వ్యక్తులుగా గుర్తించారు. గురువారం దుబ్బాక పట్టణంలో శివాజీ విగ్రహం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీస్‌లను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. వెంటనే వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

యువతిని వేధించిన యువకుడు

కల్హేర్(నారాయణఖేడ్): యువతితో అసభ్యకరంగా ప్రవర్తించి ఫేస్‌బుక్‌లో ఫొటోలు, వీడియోలు పెట్టిన యువకుడిని అరెస్టు చేసినట్లు కల్హేర్ ఎస్ఐ వెంకటేశం గురువారం తెలిపారు. నిజాంపేట మండలం బాచేపల్లికి చెందిన ఓ యువతిని అదే గ్రామానికి చెందిన చాకలి రాజు కుమార్ ఇటీవల వేధింపులకు గురిచేశాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు యువకుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టండి

డీజీపీ జితేందర్



మాట్లాడుతున్న డీజీపీ జితేందర్

మెదక్ మున్సిపాలిటీ: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీ జితేందర్ జిల్లా పోలీసు అధికారులకు సూచించారు. గురువారం మెదక్ జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఆయన ఇక్కడి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన రోడ్లపై అధిక స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. ప్రమాదకర ప్రదేశాల్లో రాత్రి వేళల్లో సైతం స్పష్టంగా కనిపించేలా రేడియంతో తయారు చేసిన సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. సీసీటీవీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలన్నారు. రాత్రి వేళల్లో బీట్‌ల నిర్వహణ, పెట్రోలింగ్ సమర్థంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ఇతర పోలీసు అధికారులు పాల్గొనారు.

మూడు షాపుల్లో చోరీ


చిందరవందరగా సామగ్రి

హత్నూర(సంగారెడ్డి): గుర్తు తెలియని దుండగులు కిరాణా, మెడికల్ షాపుల్లో చోరీకి పాల్పడిన ఘటన హత్నూర మండలంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. సిరిపురం గ్రామానికి చెందిన కోమటి యాదగిరి కిరాణ దుకాణం గోడకు దుండగులు రంధ్రం పెట్టి డబ్బులతోపాటు సామగ్రి ఎత్తుకెళ్లారు. అనంతరం విఠల్ రెడ్డికి సంబంధించిన ఎరువుల దుకాణం వెంటిలేటర్ పగులగొట్టి నగదును తీసుకెళ్లారు. బాధితులు గురువారం పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై సుభాష్ తెలిపారు. అలాగే, మంగళవారం రాత్రి హత్నూర ఐటీ కాలనీలోని ఓ మెడికల్ షాపు, ఇంట్లో చోరీకి పాల్పడిన దుండగులు బంగారం, సుమారు రూ.లక్ష వరకు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

స్క్రాబ్ గోదాంలో అగ్ని ప్రమాదం


గోదాంలో ఎగిసిపడుతున్న మంటలు

నర్సాపూర్: గోదాంలో అగ్ని ప్రమాదం జరిగి భారీగా స్క్రాబ్ కాలి బూడిదైంది. వివరాల్లోకి వెళ్తే.. నర్సాపూర్‌కు చెందిన రహమాన్ ఆర్‌టీసీ డిపో ఎదురుగా జాతీయ రహదారి పక్కన స్థలంలో స్క్రాబ్ గోదాం ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్నాడు. కాగా గోదాం ఆవరణలో ఓ గది నిర్మించి కుటుంబానికి చెందిన కొంత సామగ్రి భద్రపరిచా రు. గురువారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి గోదాంలోని స్క్రాబ్‌తోపాటు గది లోని సామగ్రి కాలి బూడిదైంది. మంటలార్పే ప్రయత్నంలో రహమాన్ అస్వస్థతకు గురి కాగా స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సుమారు రు.10 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబీకులు తెలిపారు. దట్టమైన పొగలు రావడంతో చుట్టుపక్కలవారు ఆందోళన చెందారు. ఎమ్మెల్యే సునీతారెడ్డితో పాటు ఆయా పార్టీల నాయకులు ప్రమాద స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించారు.

జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య


నర్సింహచారి (ఫైల్)

చేగుంట(తూప్రాన్): చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మాసాయిపేట మండలం చెట్లతిమ్మాయిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కమ్మరి నర్సింహచారి(51) భార్య లలిత 17 ఏళ్ల నుంచి ఇంట్లోంచి వెళ్లిపోయింది. వీరికి కూతురు, కుమారుడు ఉండగా కూతురు వివాహం జరిపించాడు. ప్రస్తుతం కొడుకు బాలుచారితో కలిసి ఉంటున్నాడు. కొద్ది రోజులుగా నర్సింహచారి అమ్మ మనతో లేకపోవడంతో బాధగా ఉందని కొడుకుతో చెబుతూ బాధపడుతున్నాడు. 21న రాత్రి ఇంట్లోంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువులుతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఆచూకీ కోసం వెతికినా ఆచూకీ దొరకలేదు. గురువారం స్థానిక చెరువులో మృతదేహం తేలడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

జామ తోట.. లాభాల బాట

30 గుంటల్లో సేంద్రియ పద్ధతిలో సాగు

- ఈ ఏడాది రూ.లక్ష ఆదాయం
- 15 ఏళ్ల పాటు చేతికి రానున్న కాత
- ఆదర్శంగా నిలుస్తున్న రైతు శంకర్‌నాయక్


జామతోట వద్ద రైతు శంకర్‌నాయక్

కౌడిపల్లి(నర్సాపూర్): సాంప్రదాయ వరి సాగుకు ప్రత్యామ్నాయంగా జామతోట సాగుకు ముందుకొచ్చాడు. తనకున్న ఆరు ఎకరాల్లో ఓ చోట 30 గుంటలు జామతోట సాగు చేశాడు. దీని కోసం అలహాబాద్ సఫేదా రకం జామ మొక్కలను తెచ్చి డ్రిప్ సౌకర్యం ఏర్పాటు చేసి నాటాడు. ప్రస్తుతం ఖర్చులు పోనూ ఏడాదికి రూ.లక్ష లాభం వస్తుందని చెబుతున్నాడు గిరిజన రైతు శంకర్‌నాయక్.

కౌడిపల్లి మండలం కొట్టాల పంచాయతీ లింగంపల్లితండాకు చెందిన గిరిజన రైతు శంకర్ నాయక్ కుటుంబ సభ్యులకు ఆరు ఎకరాలు వ్యవసాయ భూమి ఉంది. ప్రతీ ఏడాది వరి పంట మాత్రమే సాగు చేసేవాడు. గతంలో చెరుకు, మొక్కజొన్న సాగు చేసిన అడవి పందుల బాదతో వాటిని సాగు చేయడం లేదు. ప్రత్యామ్నాయంగా వేరే పంట సాగు చేయాలని జామతోట వైపు దృష్టి సారించాడు. దీని కోసం ఓ చోట 30 గుంటల భూమిలో ఏడాది వయస్సు ఉన్న అలహాబాద్ సఫేదా రకం జామ మొక్కలను రూ.80 కి ఒకటి చొప్పున నర్సాపూర్ నర్సరీ నుంచి 300 మొక్కలను తెచ్చి 2000 సంవత్సరంలో నాటాడు. డ్రిప్ సౌకర్యం ఏర్పాటు చేసి సేంద్రియ పద్ధతిలో సాగుచేస్తున్నాడు. తన వద్ద ఉన్న పశువులు, ఆవుపేడ ఎరువుగా మొక్కలకు వేస్తున్నాడు.

రూ.లక్ష ఆదాయం

జామతోటలో మొక్కలు నాటిన తర్వాత రెండేళ్ల వరకు పూత రాగానే తెంపివేశాడు. దీంతో మొక్క బలంగా పెరిగింది. ఏడాదికి రెండు సార్లు కాతకు వస్తుంది. గతేడాది రెండు పంటలకు రూ.లక్ష ఆదాయం రాగా పెట్టుబడి ఖర్చులు తీయినాయి. ఈఏడాది మరో రూ.లక్ష ఆదాయం వచ్చింది.

పండ్ల తోటలతో మంచి ఆదాయం

మూడు నెలలుగా జామ కాయలను కౌడిపల్లి, మంబోజిపల్లి, దుంపలకుంటతోపాటు అప్పుడప్పుడూ టేక్మాల్ అంగడిలో అమ్ముతున్నా. మిగితా రోజుల్లో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, గణేశ్ టెంపుల్ వద్ద విక్రయిస్తా. ప్రతిరోజూ క్వింటాల్ జామ కాయలు బస్‌లో తీసుకెళ్లి కిలో రూ.50 నుంచి రూ.60కి అమ్ముతున్నా. రైతులు పండ్లతోటలు సాగు చేస్తే మంచి ఆదాయం వస్తుంది. వరి సాగు 30 గుంటల్లో చేస్తే రూ.15 వేలు ఆదాయం రావడం కష్టమే. భవిష్యత్‌లో మరింత సాగు పెంచుతా.

– శంకర్‌నాయక్, రైతు

సాక్షి మెదక్

శుక్రవారం । 24 । జనవరి । 2025



కోట్లకు చేరిన ఉచిత ప్రయాణం

'మహాలక్ష్మి' కింద మహిళలు రూ.4,500 కోట్ల ఉచిత ప్రయాణం చేశారని మంత్రి పొన్నం తెలిపారు. వివరాలు IIలో ▸



జామ తోట లాభాల బాట

గిరిజన రైతు శంకర్‌నాయక్ జామతోట సాగు చేస్తూ లాభాలు అర్జిస్తున్నాడు. వివరాలు IIలో ▸



వేతనాలు అందేనా?

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అర్చకులకు నెలల తరబడి వేతనాలు విడుదల కావడం లేదు. వివరాలు IIIలో ▸

పరీక్షల వేళ.. పరేషాన్ వద్దు

ఫోన్ చేయండి.. ఒత్తిడిని తగ్గించుకోండి

- ఇంటర్ విద్యార్థులకు టెలీమానస్ సేవలు
- 24 గంటలు అందుబాటులో టోల్ ఫ్రీ



మెదక్ కలెక్టరేట్: ఇంటర్ వార్షిక పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతుంటారు. సరిగా రాయలేక పోతామనే భావన వారిని మరింతగా భయపెడుతుంది. అయితే ఇది విద్యార్థి స్వయంగా సృష్టించుకునే ఒత్తిడి. ఇలాంటి వారికి అండగా నిలవాలని ఇంటర్ బోర్డు టెలీమానస్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. పరీక్షల వేళ విద్యార్థుల ఒత్తిడిని తగ్గించి వారిలో మనోధైర్యం నింపేలా నిపుణులు సూచనలు అందిస్తున్నారు.

మార్చి 5వ తేదీ నుంచి పరీక్షలు

మార్చి 5వ తేదీ నుంచి 25 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. అలాగే ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఇంటర్ బోర్డు ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఇప్పటికే 90 రోజుల ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. ప్రతివారం పరీక్షలు నిర్వహించడంతో పాటు చదువులో వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విద్యార్థుల అభ్యసన పెంపుపై చర్యలు తీసుకుంటుంది.

జిల్లాలో 59 కళాశాలలు

జిల్లాలో మొత్తం 59 జూనియర్ కళాశాలలు ఉండగా, 16 ప్రభుత్వ కళాశాలు, 10 ప్రైవేట్ కళాశాలలు, 33 సెక్టోరియల్ కళాశాలలు ఉన్నాయి. మొదటి సంవత్సరంలో 6,066, ద్వితీయ సంవత్సరంలో 6,418 కలిపి మొత్తం 12,484 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా అన్ని కళాశాలల్లో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు మెడిటేషన్ క్లాస్‌లు నిర్వహిస్తున్నారు.

14416 టోల్‌ఫ్రీ నంబర్

టెలీమానస్ 14416 టోల్‌ఫ్రీ నంబర్ గురించి చాలా మందికి అవగాహన లేక సేవలకు దూరంగా ఉంటున్నారు. ఒత్తిడి, క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. విద్యార్థుల కోసం ఈ సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి. సిబ్బంది ఓపికగా సమస్యలను వింటూ సమాధానాలు ఇస్తారు. ఇంటర్‌తో పాటు భవిష్యత్ లక్ష్య సాధనకు అవలంభించాల్సిన పద్ధతులను వివరిస్తారు. సోషల్ మీడియాకు దూరంగా ఉంటే కలిగే ప్రయోజనాలు, ఆరోగ్యం, జాగ్రత్తలు, చదువు ప్రణాళిక, ఒత్తిడికి గురికాకుండా మార్కుల సాధనకు సలహాలు, సూచనలు ఇస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి



పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికావొద్దు. పరీక్ష తప్పుతామని ఆందోళన చెందొద్దు. విద్యాపరంగా ఏమైనా సమస్యలుంటే అధ్యాపకుల ద్వారా పరిష్కరించుకోవాలి. అలాగే టెలీమానస్ సేవల కోసం 14416 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలి. అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి భయం పోగొడుతారు.

– మాధవి, డీఐఈఓ

న్యూస్‌రీల్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: ఎస్జీటీయూ

మెదక్ కలెక్టరేట్: విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్జీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం అన్నారు. గురువారం డీఈఓ రాధాకిషన్ చేతుల మీదుగా యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. కొత్త మండలాలల్లో సామగ్రి, ఎంఈఓ కార్యాలయం సిబ్బందిని పూర్తిగా నియమించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డీఈఓ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు జంక అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిమల్లె జగన్, ఇతర సభ్యులు పరశురాం, దివ్య, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి



డీఆర్‌డీఓకు ఫిర్యాదు చేస్తున్న వెల్మకన్న గ్రామస్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను విధుల నుంచి తొలగించాలని డీఆర్‌డీఓ శ్రీనివాసరావుకు గురువారం వెల్మకన్న గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ ముత్యాలు అవకతవకలకు పాల్పడుతున్నాడని తెలిపారు. గతంలో ఓసారి సస్పెండ్ అయిన తిరిగి విధుల్లో చేరాడన్నారు. ఇటీవల జరిగిన సామాజిక తనిఖీలో సైతం తిరిగి అధికారులు సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. మరోసారి అతడిని విధుల్లోకి తీసుకోకుండా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాజేందర్, ప్రకాష్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్త, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. దీంతో పాటు గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ఏకపక్షంగా ఏర్పాటు చేశారని ఫిర్యాదు చేశారు.

అన్ని అంశాలపై అవగాహన అవసరం: డీఈఓ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో అధికారులు

మెదక్ కలెక్టరేట్: విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలని డీఈఓ రాధాకిషన్ సూచించారు. ఈనెల 25న జిల్లా కేంద్రంలో నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం మెదక్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. పోటీల్లో జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థుల వివరాలను జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి వివరించారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, హెచ్‌ఎం రేఖ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జ్యోతి యాత్ర'ను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశం

చేగుంట(తూప్రాన్): అమరవీరుల జ్యోతి యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం పిలుపునిచ్చారు. చేగుంటలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈనెల 25వ తేదీ నుంచి 28 వరకు సీపీఎం రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 25న చేగుంట మండలం పొలంపల్లి శివారులో కేవల్‌కిషన్ సమాధి నుంచి అమరవీరుల జ్యోతి యాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా నాయకురాలు బాలమణి, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యం

- డీజీపీ డాక్టర్ జితేందర్
- జిల్లాలో కొత్త పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు



సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న డీజీపీ జితేందర్, ఎంపీ రఘునందన్‌రావు తదితరులు

మెదక్ మున్సిపాలిటీ: తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోలీస్‌శాఖ పనిచేస్తుందని రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్‌ను ప్రారంభించి మాట్లాడారు. జిల్లాకు మంచి పరేడ్‌గ్రౌండ్ రావడం శుభసూచికం అన్నారు. క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వం అలవాటు పడుతుందన్నారు. పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పోలీసులకు సంబంధించిన ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. సరెండర్ లీవ్ బిల్లుల కోసం రూ. 200 కోట్లు, ఆరోగ్య భద్రత కోసం రూ. 75 కోట్లు విడుదలైనట్లు వివరించారు. అమీన్‌పూర్, రాయపోల్, చేగుంట, నార్సింగి, మండల కేంద్రాల్లో కొత్త భవనాల నిర్మాణంతో పాటు నూతన మండల కేంద్రాల్లో పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి నిబద్ధత, క్రమశిక్షణ గల అధికారి అని కొనియాడారు. తాను నిర్మల్ ఏసీపీగా ఉన్నప్పుడు ఆయన కడెం ఎస్సైగా పనిచేశారని గుర్తుచేశారు. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ.. పోలీసుల మెడికల్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. టీఏ, డీఎల్ కూడా రావడం లేదని.. దీనిని మొదటి ప్రాధాన్యతగా చూడాలని కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి కొన్ని పోలీస్‌స్టేషన్ భవనాల నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయని, కొత్త పోలీస్‌స్టేషన్లు సైతం కావాల్సి ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో సీసీటీవీలు పనిచేయడం లేదని డీజీపీ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు, జిల్లాలోని అన్ని మండలాల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నక్సల్స్, నార్కోటిక్ డ్రగ్స్‌పై ఉక్కుపాదం

నక్సల్స్, నార్కోటిక్ డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని డీజీపీ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసులను త్వరితగతిన ఛేదించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో డయల్ 100 సేవలందించేందుకు 2,000 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సైబర్ క్రైమ్‌తో రూ. 180 కోట్లు రికవరీ చేశామన్నారు. రూ. 300 కోట్లను వేరే అకౌంట్‌లోకి వెళ్లకుండా అడ్డుకున్నట్లు వివరించారు. ప్రపంచస్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ 24గంటలు సేవలందిస్తుందని చెప్పారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కలెక్టర్ రాహుల్‌రాజ్



గ్రామ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

రేగోడ్(మెదక్)/అల్లాదుర్గం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మండలంలోని సిందోల్‌లో గురువారం జరిగిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయాలకతీతంగా అర్హులను పథకాలకు ఎంపిక చేయాలని సూచించారని చెప్పారు. ఏదైనా కారణంతో అర్హత ఉండి జాబితాలో పేర్లు రాకపోతే గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా పథకంలో సాగుకు యోగ్యం కానీ భూములను తొలగించామని, సాగు భూములకే రైతు భరోసా వర్తింపచేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు మూడు దఫాలుగా జాబితాలు తయారు చేశామన్నారు. మొదటి విడతలో ఇళ్ల స్థలాలు ఉండి అర్హత ఉన్న వారికి, రెండో జాబితాలో ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, రుణమాఫీ చేసిందన్నారు. రూ. రెండు లక్షల పైన ఉన్న రుణాలు దశలవారీగా మాఫీ అవుతాయని వివరించారు. అనంతరం మర్పల్లి ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి నూతన భవనంలోకి మార్చాలంటూ అధికారులను ఆదేశించారు. అనంతరం అల్లాదుర్గంకు మంజూరైన మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల, ఐటీఐ, ఫైర్‌స్టేషన్, ఐసీడీఎస్ ప్రాజెక్టు భవన నిర్మాణాల కోసం రెవెన్యూ అధికారులు ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. నీటి సౌకర్యం, రవాణాపై తహసీల్దార్ మల్లయ్యను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి దగ్గరలో ప్రభుత్వం స్థలం ఉందా అని ఆరా తీశారు. కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు.

తెరపైకి 'పేట' ఆర్టీసీ డిపో!

- 20 ఏళ్ల క్రితమే ఐదెకరాల అందజేత
- ఇప్పటికీ మంజూరు కాని ఆర్టీసీ డిపో
- మంత్రి ప్రకటనతో మళ్లీ ఆశలు



డిపో ఏర్పాటు కోసం కేటాయించిన స్థలం ఇదే

రామాయంపేట(మెదక్): రాష్ట్రంలో కొత్తగా బస్ డిపోలను ఏర్పాటు చేస్తున్నట్లు ఇటీవల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడంతో రామాయంపేట డిపో వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. బస్‌డిపో ఏర్పాటు కోసం సుమారు 20 ఏళ్ల క్రితం స్థానికులు తారురోడ్డును ఆనుకుని ఉన్న విలువైన ఐదెకరాల స్థలాన్ని చదును చేసి ఇచ్చారు. అప్పుడు సీఎం హోదాలో చంద్రబాబునాయుడు, అప్పటి రవాణాశాఖ మంత్రి కేసీఆర్ సదరు స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో డిపో మంజూరు చేస్తామని ప్రకటించారు. ఆమేరకు ఆర్టీసీ వారు సదరు స్థలాన్ని సంస్థ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుని చుట్టూ హద్దులు ఏర్పాటుచేశారు. తరువాత ఈ విషయమై ఎవరూ పట్టించుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. దీంతో విలువైన ఈ స్థలం అన్యాక్రాంతమవుతుంది. ఆర్టీసీ అధికారులు ఏర్పాటుచేసిన హద్దులను సైతం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. డిపో మంజూరు కోసం స్థానికులు పలుమార్లు అప్పటి ఆర్టీసీ చైర్మన్ సత్యనారాయణరావుకు వినతిపత్రాలు అందజేశారు. రామాయంపేట పరిసరాల్లో నిజాంపేట, నార్సింగి, చేగుంట, చిన్నశంకరంపేట, మాసాయిపేట, కామారెడ్డి జిల్లా బిక్కనూర్, దోమకొండ, బీబీపేట, సిద్దిపేట జిల్లా పరిధిలోని భూంపల్లి తదితర మండలాలు ఉన్నాయి. రామాయంపేటలో డిపో ఏర్పాటైతే చుట్టుపక్కల ఉన్న సుమారు 100 గ్రామాలకు రవాణా సదుపాయం ఏర్పడుతుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అర్హులమైనా ఎంపిక చేయరా?

- జాబితాలో పేర్లు లేకపోవడంపై ఆగ్రహం
- పంచాయతీ కార్యదర్శిని చుట్టుముట్టిన గ్రామస్తులు



ప్రజలకు నచ్చచెబుతున్న అదనపు కలెక్టర్ నగేష్

కొల్చారం(నర్సాపూర్): ఇల్లు ఉన్న వారికే కొత్తగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంపై మండలంలోని కిష్టాపూర్ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామంలో గురువారం ప్రజాపాలనలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ నగేష్ హాజరయ్యారు. గ్రామసభ ప్రారంభం కాగానే తహసీల్దార్ గఫార్‌మియా గ్రామంలో ఇళ్ల మంజూరుకు సంబంధించిన పేర్లను చదువుతున్న క్రమంలో ఇప్పటికే ఇళ్లు ఉన్న వారి పేర్లే జాబితాలో ఉండడం, గుడిసెల్లో ఉంటున్న తమ పేర్లు ఎందుకు లేవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి మమత అవినీతికి పాల్పడిందని, ఆమెను వెంటనే గ్రామం నుంచి పంపి వేయాలంటూ అదనపు కలెక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. దీంతో గందరగోళ వాతావరణం నెలకొంది. దీంతో అదనపు కలెక్టర్ నగేష్ జోక్యం చేసుకొని జాబితాలో పేర్లు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని, తిరిగి సర్వే జరిపి అర్హులకే పథకాలు వర్తింపజేస్తామని ప్రజలకు నచ్చజెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయినప్పటికీ అక్కడి ప్రజలు శాంతించలేదు. పంచాయతీ కార్యదర్శిని చుట్టుముట్టి ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోదావరి, పీఏసీఎస్ చైర్మన్ మల్లేశంగౌడ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని డీడబ్ల్యూఓ హైమావతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాకు రూ. 50 వేల విలువైన 25 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. గతంలో లబ్ధిపొందిన వారికి అవకాశం లేదన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి 2వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం సంబంధిత వెబ్‌సైట్‌లో సంప్రదించాలని చెప్పారు.

ఆ దరఖాస్తులు ఎటుపోయాయి?

నాగ్సాన్‌పల్లి గ్రామసభలో ఎమ్మెల్యే సునీతారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్/కౌడిపల్లి: ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని ఎంపిక చేయకుండా కులగణన సర్వే ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం ఏమిటని, ప్రజాపాలన దరఖాస్తులు ఎటుపోయాయని ఎమ్మెల్యే సునీతారెడ్డి అధికారులను ప్రశ్నించారు. గురువారం మండలంలోని నాగ్సాన్‌పల్లి గ్రామసభకు ఎమ్మెల్యే హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు జాబితా చదవడంతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న తమకు రేషన్‌కార్డులు మంజూరు కాలేదని గ్రామస్తులు చెప్పారు. గ్రామసభకు ప్రత్యేక అధికారి, ఐబీ ఏఈ రవిమోహన్ గంట ఆలస్యంగా రావడంతో చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఎమ్మెల్యే ఆదేశించారు. చెరువు కట్టు కాలువకు సంబంధించిన పూర్తి నివేదిక ఇవ్వాలని ఏఈని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం నర్సాపూర్‌లో ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్రామ, వార్డు సభలలో ప్రజలు అధికారులను తిడుతున్నారని, పథకాలు తమకెందుకు మంజూరు చేయలేదని నిలదీస్తున్నారని తెలిపారు. జాబితాలో పేర్లు లేని వ్యక్తులు మళ్లీ దరఖాస్తు చేయాలనడం విచారకరమని అన్నారు. రైతు భరోసా ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని మాట మార్చారన్నారు. ఆత్మీయ భరోసా పథకంలో అనర్హుల పేర్లు ఉన్నాయని, వాటిని సరి చేసి అర్హులకు అందజేయాలని డిమాండు చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలు సరిగా లేవన్నారు. సమావేశంలో ఆయా మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సత్యంగౌడ్, యాదాగౌడ్, సూరారం నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

భగ్గుమన్న విభేదాలు

పటాన్‌చెరు కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే గూడెం వర్సెస్ కాటా



రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ కార్యకర్తలు

పటాన్ చెరు: కాంగ్రెస్‌లో విభేదాలు భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి కాంగ్రెస్ అసమ్మతి సెగ తగిలింది. గూడెం కాంగ్రెస్‌లో చేరినప్పట్నుంచీ ఆ పార్టీ కార్యకర్తలు ఆయనపై లోలోపల రగిలిపోతూనే ఉన్నారు. గురువారం పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనానికి పార్టీ శ్రేణులు ప్రయత్నించడంతో పాటు క్యాంపు కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ప్రశాంత రాజకీయాలకు పెట్టింది పేరైన పటాన్‌చెరు నియోజకవర్గంలో తొలిసారి రాజకీయం రచ్చకెక్కింది. కాంగ్రెస్‌లో చేరినప్పటికీ గూడెం బీఆర్‌ఎస్‌కే అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలతో ఇటీవల బొల్లారంలో ఎమ్మెల్యే పర్యటనను కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే గూడెంపై కాంగ్రెస్ పార్టీకే చెందిన కాటా శ్రీనివాస్‌గౌడ్ తన వర్గీయులను రెచ్చగొడుతున్నారని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

ఇప్పటికీ గులాబీ రంగు కుర్చీలే...

ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో కనీసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో కూడా పెట్టలేదని ఆ కార్యాలయంలో కుర్చీలు ఇంకా గులాబీ రంగులోనే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. గ్రామాల్లో పట్టణాల్లో కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్యే సరైన గుర్తింపునివ్వడం లేదని బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికే ప్రాధాన్యతనిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే వాస్తవానికి పటాన్‌చెరులో బీఆర్‌ఎస్ కాంగ్రెస్‌లో అధికార ప్రతిపక్షంగా కొనసాగుతోందనేది బహిరంగ రహస్యం.

గూడెం జంప్‌తో ఆశలపై నీళ్లు

గత 15 ఏళ్లుగా కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష నాయకులుగానే పోరాటం చేస్తూ ఉండిపోయారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రాగానే నామినేటెడ్ పదవులు, ఇతర పదవులపై ఆశలుపెట్టుకున్న కాటా శ్రీనివాస్ వర్గీయులు గూడెం పార్టీలోకి రావడంతో నీరుగారిపోయారు. అయితే అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే కాటా శ్రీనివాస్‌గౌడ్ అధికారుల బదిలీల విషయంలో చక్రం తిప్పారు. దీంతో ఎమ్మెల్యేగా తాను పట్టుకోల్పోతున్నానని గ్రహించిన గూడెం మహిపాల్‌రెడ్డి నేరుగా సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి తన అనుచరగణం సూచించినట్లుగా అధికారులను బదిలీలను చేయించుకున్నారు. దీంతో అధికారంలోకి వచ్చినప్పటికీ తాము ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నేతలుగా మిగిలిపోవాల్సి వస్తోందని కాటా వర్గం అసంతృప్తితో రగిలిపోతోంది. ఎలాగైనా రాష్ట్ర కాంగ్రెస్ దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతోనే తాజాగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు.

ఒక నియోజకవర్గం.. మూడు గ్రూపులు

ఒకవైపు ఎంపీగా పోటీ చేసిన నీలం మధు ముదిరాజ్ మరోవైపు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కాటా శ్రీనివాస్‌గౌడ్ వర్గీయులతో పటాన్‌చెరు కాంగ్రెస్ మూడు గ్రూపులుగా విడిపోయింది. గురువారం కొల్లూరులో మాజీ సర్పంచ్ రాజీవ్ నేతృత్వంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యేపై నిరసన వ్యక్తం చేశారు. ఇకనుంచి ప్రతీ చోట ఎమ్మెల్యే గూడెంను అడ్డుకోవాలని కాటా వర్గం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీని కాపాడుకునేందుకే ఈ చర్యలు తీసుకోవాల్సి వస్తోందని కాటా వర్గీయులు బహిరంగంగా చెబుతున్నారు.

చిల్లర రాజకీయాలు తగవు

కాటా వర్గంపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చిల్లర రాజకీయాలు–చిల్లరగాళ్లు అంటూ కాటానుద్దేశించి విమర్శలు చేశారు. తన క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించారు. ప్రజలతో రెండుసార్లు ఛీ కొట్టించుకున్నా కాటాకు ఇంకా సిగ్గులేదు, రాదు అని మండిపడ్డారు. కార్యాలయంపై దాడి విషయాన్ని అధిష్టానం పెద్దలకు తీసుకెళ్తానని చెప్పారు.



బాలికల గురుకుల పాఠశాల తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న కమిషనర్ బాల మాయాదేవి

తూప్రాన్: పట్టణంలోని పోతరాజుపల్లి వద్ద కొనసాగుతున్న వెల్దుర్తి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కమిషనర్ బాల మాయాదేవి గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాబోధన, భోజన వసతులు, వైద్యపరీక్షలు తదితర సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి రాత్రి నిద్రించారు.